## భారీ మెజార్టీతో మంత్రి గెలుపు ఖాయం



చీర్యాల్‌లో మహిళలతో కలిసి ప్రచారంలో పాల్గొన్న మండల ఎన్నికల ఇన్‌చార్జి తూముల సునీత వెంకటేశ్వర్‌రావు

కీసర, నవంబర్8: కీసర మండలం నుంచి మంత్రి చామకూర మల్లారెడ్డికి భారీ మెజార్టీ రావడం ఖాయమని మండల ఎన్నికల ఇన్‌చార్జి తూముల సునీతవెంకటేశ్వర్‌రావు తెలిపారు. మంగళవారం కీసర, బర్సీగూడ, చీర్యాల్ తదితర గ్రామాల్లో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి మంత్రి మల్లారెడ్డి గెలుపు కోసం ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 10 పంచాయతీల్లోని ప్రతి గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించామని ప్రతి గ్రామంలో ప్రజలంతా బీఆర్‌ఎస్‌కు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారన్నారు. ప్రధానంగా ప్రతి ఇంటికీ సీఎం కేసీఆర్ అందించిన పథకాలతో లబ్ధి చేకూరిందన్నారు. స్వచ్ఛందంగా మంత్రి సుమారు రూ.60 కోట్లతో ప్రతి గ్రామంలో సీసీరోడ్డులు, ఆలయాల అభివృద్ధి చేశారని అన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలంతా బీఆర్‌ఎస్ పట్ల బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు శ్రీధర్‌రెడ్డి, ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు.

## మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం..



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణ

కీసర, నవంబర్ 28: మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని ఎంపీపీ మల్లారపు ఇందిరలక్ష్మీ నారాయణ తెలిపారు. కీసర మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లోని పలు సమస్యలను ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిషత్ నిధులను పంచాయతీలకు సమంగా నిధులను వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు.మంత్రి మల్లారెడ్డి సహకారంతో మండలానికి అత్యధిక నిధులను తీసుకొచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గ్యామా, వైస్ ఎంపీపీ సత్తిరెడ్డి, ఎంపీటీసీలు నారాయణశర్మ, కవితశశికాంత్, కిరణ్‌జ్యోతి, మండల కోఆప్షన్ సభ్యులు ఎం.డి. బషారత్ ఆలీ, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు ఉన్నారు.

## మద్యం దుకాణాల మూసివేత

మేడ్చల్, నవంబరు 28: ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్ ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాలను మంగళవారం సాయంత్రం 5 గంటలకు మూసి వేయించారు. ఈ సందర్భంగా సీఐ నవనీత మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఇచ్చిన ఆదేశాల మేరకు మద్యం దుకాణాలను మూసి వేయించామన్నారు. పోలింగ్ ముగిసే 30వ తేదీ వరకు మేడ్చల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న మద్యం దుకాణాలు, బార్లు, కల్లు దుకాణాలను మూసి వేయిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం నిల్వలు ఉన్నట్టు గుర్తించినా, మద్యం దుకాణాలను తెరిచినా ఎక్సైజ్ శాఖ టోల్ ఫ్రీ నంబరుకు గానీ, 8712658740నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా దళాలు మంగళ వారం మేడ్చల్ పుర వీధులు గండా కవాతు నిర్వహించారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. -మేడ్చల్, నవంబరు 28



బోయినిపల్లిలో మంత్రి మల్లారెడ్డి కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మేడ్చల్ మండలం ఎల్లంపేటకు చెందిన ఎస్సీ కాలనీ వాసులు



బోడుప్పల్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు తరలివచ్చిన జనం

# గులాబీ జోష్

- జన ప్రభంజనం..బీఆర్‌ఎస్‌దే విజయం
- మల్లారెడ్డి ప్రచారానికి బ్రహ్మరథం
- భారీగా బీఆర్‌ఎస్‌లో చేరికలు
- సంక్షేమానికి జై కొడుతున్న ప్రజలు

మేడ్చల్, నవంబరు 28: బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమానికే మేడ్చల్ ప్రజలు జై కొడుతున్నారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు, యువకులు, కుల సంఘాల నుంచి లభిస్తున్న మద్దతు ఇందుకు నిదర్శనంగా కన్పిస్తోంది. అభ్యర్థుల ఎంపిక నుంచే కాంగ్రెస్, బీజేపీల్లో అనైక్యతత వెలుగు చూసింది. అన్ని పార్టీల కంటే ముందు బీఆర్‌ఎస్ అభ్యర్థులను ప్రకటిస్తే కాంగ్రెస్, బీజేపీలు అభ్యర్థుల ఎంపికలో వెనుకబడ్డాయి. కుమ్ములాటలతో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు కూడా ఖరారు కాని పరిస్థితి ఏర్పడింది. ఆ తర్వాత ప్రచారం నిర్వహించినా అంతం త మాత్రంగానే స్పందన వచ్చింది.

### కలిసొచ్చిన అభ్యర్థుల ఎంపిక

రాష్ట్రంలో ఉన్న అతి పెద్ద నియోజకవర్గాల్లో మేడ్చల్ ఒకటి. దాదాపు 6లక్షల మంది ఓటర్లు ఉన్నారు. మేడ్చల్, శామీర్‌పేట, మూడుచింతపల్లి, ఘట్‌కేసర్, కీసర మండలాలతో పాటు 7 మున్సిపాలిటీలు, మూడు కార్పొరేషన్‌లు ఉన్నాయి. బీఆర్‌ఎస్ ప్రకటించిన అభ్యర్థుల మొదటి జాబితాలోనే మంత్రి మల్లారెడ్డికి చోటు లభించింది. అంతకు ముందు మల్లారెడ్డి ప్రజల్లో ముందున్నారు. ఆత్మీయ సమ్మేళనాలతో పార్టీకి దూరంగా ఉన్న వారిని ఏకతాటిపైకి తీసుకువచ్చారు. ఆ తర్వాత రోజు రోజుకు ప్రచార జోరుగా పెంచారు. తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, తాను ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి తీసుకున్న చర్యలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

### భారీ స్పందన

మంత్రి మల్లారెడ్డి పక్కా ప్రణాళిక ప్రకారం ప్రత్యర్థులను ఊపిరి సలపనివ్వకుండా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ సభ అనంతరం ప్రచారంలో మరింత దూకుడు పెంచారు. ఉదయం, రాత్రి వరకు ప్రచారం నిర్వహించారు. ఆశీర్వాద సభలు, కార్నర్‌మీంటింగ్‌లు, ఆత్మీయ సమ్మేళనాలు, చేరిక కార్యక్రమాల్లో హోరెత్తించారు. మేడ్చల్, దమ్మాయిగూడ, జవహర్‌నగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలతో పాటు వివిధ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాలకు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు తండోతండాలుగా తరలివచ్చారు. మంగళహారులతో స్వాగతం పలికారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకున్న వచ్చిన మార్పులు, 24 గంటల కరెంట్, ఇంటింటికి నీళ్లు, ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు లాంటి పథకాలతో నియోజకవర్గంలో మున్సిపాలిటీలు, గ్రామాల్లో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీల వైఫల్యాలను, అధికారంలో ఉన్నప్పుడు పనిచేసిన తీరు, ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమపథకాల విమర్శనాస్త్రాలను సంధించారు.



నాగారం మున్సిపాలిటీ 3వ వార్డులోని వివిధ కాలనీల ప్రజలు మల్లారెడ్డికి ఏకగ్రీవంగా మద్దతినిస్తామని చేసిన తీర్మాన ప్రతిని చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అందజేస్తున్న దృశ్యం

### ఏకగ్రీవంగా మద్దతు

బీఆర్‌ఎస్‌కు పలు కుల సంఘాలు, కాలనీలు ఏకంగా మద్దతిచ్చాయి. నాగారం మున్సిపాలిటీకి చెందిన 3వ వార్డుకు చెందిన వివిధ కాలనీల ప్రజలు ఏకగ్రీవంగా మంత్రి మల్లారెడ్డికి మద్దతు ఇస్తున్న ప్రకటించారు. ఆ తర్వాత మేడ్చల్ మండలం నూతన్‌కల్ గ్రామానికి ముదిరాజ్, గౌడవెల్లికి చెందిన కుర్మ కులస్తులు, జవహర్‌నగర్ 28వ డివిజన్ కాలనీలు ప్రజలు, బోడుప్పల్ కురమ సంఘం ఇలా ఎన్నో కుల సంఘాలు, కాలనీలు మద్దతు తెలిపాయి. దీని తోడు పథకాల లబ్ధిదారులు, అభివృద్ధిని కాంక్షించే వారు, రైతుల సంపూర్ణ మద్దతు బీఆర్‌ఎస్‌కే ఉన్నందున బీఆర్‌ఎస్ విజయం నల్లేరు మీద నడకే అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

### ద్విముఖ పోటీ..

మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీలు పోటీ పడుతున్నప్పటికీ ద్విముఖ పోటీ ఉంది. కాంగ్రెస్‌లో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, నక్క ప్రభాకర్‌గౌడ్ తదితర నేతలు కాంగ్రెస్‌లో చేరినప్పటికీ వారితో పాటు క్యాడర్ మాత్రం వెళ్లలేదు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జవహర్‌నగర్, మేడ్చల్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లకు కూడా పెద్ద స్పందన కన్పించలేదు. ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర జంగయ్య యాదవ్ ప్రచారానికి జనం అంతంత మాత్రంగానే కన్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా చివరి వరకు ఇదే పరిస్థితి ఉంది. కాంగ్రెస్ ఊపు వచ్చిందని ఆ పార్టీల నాయకులు ప్రజల్లో ప్రచారం చేసుకున్నప్పటికీ జనాల్లో మాత్రం ఆ స్పందన కన్పించ లేదు.

## సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వహించాలి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 28: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం ఎన్నికల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్ పోల్ ఉదయం 5.30కి నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ రోజున ప్రతి 2 గంటలకు ఒక సారి పోలింగ్ శాతంపై ఎన్నికల అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈనెల 28న సాయంత్రం 5 గంటల నుంచి 30న రోజు పోలింగ్ పూర్తి అయ్యే వరకు 48 గంటల పాటు జిల్లాలో పకడ్బందీగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ప్రజలు సహకరించాలని అన్నారు. ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని, గుంపులు గుంపులుగా ప్రజలు ఉండకూడదని, ఐదుగురు వ్యక్తుల కంటే మించి ఉండరాదని, డోర్ టు డోర్ ప్రచారం చేయరాదని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, రెవెన్యూ అధికారి హరిప్రియ, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ వెలికితీతకు హ్యాకథాన్లు దోహదం

మేడ్చల్, నవంబరు 28: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మకతను వెలికితీయడానికి హ్యాకథాన్‌లు దోహదం చేస్తాయని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ నర్సింహారెడ్డి కళాశాలకు చెందిన త్రిశూల్ రెడ్డి అన్నారు. కళాశాలలో మంగళవారం హ్యాకథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యాకథాన్‌లతో తమ మేధాశక్తి, పరిజ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు హ్యాకథాన్‌లో పాల్గొని, తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. న్యాయ నిర్ణేతలు ఉత్తమ పరిష్కార మార్గాలను ఎంపిక చేసి, నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ లోకనాథం, సీఎస్ఈ హెచ్‌వోడీ డాక్టర్ సుజిత్, కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి, డీన్ రామసుబ్బారెడ్డి, సమన్వయకర్తలు సునీల్, కవిత, రాజు తదితరులు పాల్గొన్నారు.



హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులు


**PUBLIC NOTICE**

The Public in General are hereby informed that my client is intending to purchase the Land admeasuring 06 guntas or 726 Sq.yd covering Sy. Nos. 48 (Old No.4), situated at Majeedpur Village & Grampanchayat, Shameerpet Mandal, Medchal-Malkajgiri District from Smt. Yamsani Vanitha W/o. Y.Saibabu, R/o. 3-85/4, Thumkunta Village, Shameerpet Mandal, Medchal Malkajgiri District and also paid substantial amount as advance and earnest money. My client is now contemplating to complete the sale transaction.
If anybody having objection, right, interest of whatsoever over the said property, may contact the undersigned within one week from the date of this publication, failing which my client shall proceed with completion of sale transaction.

**M/s. M.Goverdhan Reddy**
**R.Sai Raj Reddy,**
**S.Chandrakanth**
Advocates
Plot No.6, Sri Malani Colony,
Tarbund,Secunderabad-9
Ph.No.9866118803